తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## భక్తుల సంకల్పంకోసం శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞం

తిరుమల, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:



తిరుపతి నగరంలో మరింత పవిత్రత, భక్తిభావం ఉట్టిపడేలా టిటిడి ప్రతిరోజూ నిర్వహించతలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞంలో ప్రజలు తమ సంకల్పం చెప్పుకునేలా ఏర్పాట్లు ఉంటాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం అలిపిరి వద్ద ఉన్న సప్త గోప్రదక్షిణ మందిరం ప్రాంతంలో ఈ విశేష యజ్ఞం నిర్వహించనున్నామన్నారు.

## శ్రీపరమేశ్వరి అలంకారంలో శ్రీచెంగాళమ్మ

సూళ్లూరుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళ మాత పరమేశ్వరిదేవి శరన్నవరాత్రు లలో భాగంగా ఆదివారం శ్రీపర మేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చింది. ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ దువ్వూరు బాల చంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధి కారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవే క్షించారు. అలంకార ఉభయ కర్తలుగా చెన్నైకి చెందిన శింగన ఓబుల్‌రెడ్డి, పద్మ జారెడ్డిలు వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కవిత బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది.

# ఆలయాల్లో నవరాత్రుల శోభ

### దివ్యాలంకారాల్లో అమ్మవార్ల దర్శనం





**శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై మహిళలు దీపాలు పెడుతున్న దృశ్యం, విశేషాలంకరణలో కనకదుర్గాదేవి అమ్మవారు**

శ్రీకాళహస్తి అక్టోబర్ 15 ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ఉన్న అమ్మవారి ఆలయాల్లో సందడి చోటుచేసుకుంది. నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభం కావటంతో ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాల్లో దసరా శోభాయమానంగా ఏర్పాటు చేశారు. ఉదయం బజారువీధిలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య ప్రముఖులు పట్టణంలో ఊరేగింపు జరిపారు. అమ్మవారికి సారెను అందించారు. ముఖ్యంగా పట్టణంలోనూ పరిసరాల్లోని ఆలయాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు మున్నుముట్టాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసి దుర్గాదేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వేకువ జామునుంచే ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయం నుంచి కలశాన్ని ఆలయాధికారులు తీసుకొని కొండపైకి వెళ్ళారు. ఉభయదారులు వెంటరాగా అమ్మవారికి అభిషేకాలు జరిపారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సభ్యులు. ఉభయదారులు కాసరం బాలాజి పాల్గొన్నారు.

**ఆకట్టుకుంటున్న ఆలంకారాలు:**

భాస్కరపేటలోని రాజరాజేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బజారువీధిలోని శ్రీ కన్యకారపరమేశ్వరి ఆలయంలో చైర్మెన్ జూలుగంటి ముర ళీకృష్ణ, ఉప్పువీది ఆలయంలో అధ్యక్షులు వడ్లపూడి మధుసూధనరెడ్డి సారధ్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. పొట్టి భాస్కర్, పొట్టి హరీష్‌లు వెంటరాగా సంఘ ప్రముకులు జూలుగంటి రాజేష్, ఉపాధ్యక్షుడు మోహన్, గౌరవాధ్యక్షుడు సురేంద్ర, బాలాజి, సత్య, మధు, ఊటుకూరురమేష్, రాజశేఖర్‌నాగరాజు, కె.హరిలు పాల్గొన్నారు.

# పెద్దశేషునిపై శ్రీమన్నారాయణుడు

### -నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో తొలివాహనం ఆరంభం



తిరుమల, అక్టోబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:

దేవలోకం వైకుంఠంలో ఆదిశేషుని శేషతల్పంపై కొలువుదీరిన వైనాన్ని గుర్తుచేస్తూ కలియుగవైకుంఠం తిరుమలలో నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీమహావిష్ణువు అలంకారంలో శ్రీమన్నారాయణుడు ఏడుతలల పెద్దశేషునిపై భక్తులను కటాక్షించాడు. దేవదేవుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఆదివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి ఏడుతలల స్వర్ణ శేషవాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలా టాలతో స్వామివారిని కీర్తించారు. రాత్రి 7గంటలకు వాహనమండపం వద్దనుండి ఆరంభమైన స్వామివారివాహనసేవ అత్యంత రమణీయంగా జసాగింది. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనందజీవుల వుతారని విశ్వాసం. ఈ కార్యక్రమంలోవాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యుడు సుబ్బరాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## బంగారుతిరుచ్చిపై బంగారు దేవుడు





తిరుమల, అక్టోబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి:

ఏడుకొండల వేంకటేశ్వరునికి కలియుగవైకుంఠంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా నభూతోనభవిష్యతి అనేరీతిలో ఆదివారం ఉదయం బంగారుతిరుచ్చితో ఆరంభమయ్యాయి. శ్రీదేవిభూదేవిపమేత మలయప్పస్వామి ఉదయం బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. సాధారణంగా ప్రతి మూడేళ్ళకోసారి అధికమాసం రావడంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరిపిస్తారు. ఈ ఏడాది అధికమాసం కావడంతో మలివిడత నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం మొదలయ్యాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాలకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కంకణధారణ చేశారు. ఈఉత్సవాల్లో ద్వజారోహణం, అవరోహణం ఉండవు. ఉదయం బంగారుతిరుచ్చితో మొదలైన స్వామివారి వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యుడు సుబ్బరాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# నవ్వివిపోదురుగానీ...మాకేంటి!

### ఒకటే అంశం....మూడు నిరసనలు -కష్టకాలంలోనూ కలవని తెలుగుతమ్ముళ్ళు







ప్రభాతవార్త-తిరుపతి:

"ఊరంతా ఒకదారైతే ఉలిపిరికట్టెదొకదారి"అనే చందంగా తిరుపతిలో తెలుగుదేశం పార్టీశ్రేణులు తయారయ్యారు. తెలుగుదేశంపార్టీ కష్టకాలంలో ఉన్నసమయంలోనూ పార్టీలో అందరూ కలసి ఒకేతాటిపై నిలబడి తమ ఐక్యతచాటుకోవాల్సింది పోయి అధికారపార్టీ నేతలకు సునాయాస ఓటుబ్యాంకు విమర్శలు చేసే అవకాశం ఇస్తున్నారనేది నగరంలో చర్చమొదలైంది. ఇందుకు తాజా నిదర్శనంగా టిడిపి అధినేత చంద్రబాబును రానున్న ఎన్నికలకు ముందు వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేసులో అక్రమాలు, అవినీతి పేరుతో ఉన్నఫళంగా అరెస్టుచేసి జైల్లో పెట్టారు. ఈ కేసులో ఇప్పటివరకు బెయిల్ రాకపోగా ఇంకా పలు కేసులు నమోదు చేసి రిమాండ్‌లోనే ఉంచాలనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో నెలరోజులుపైగా దాటినా చంద్రబాబుకు బెయిల్ ఇవ్వకపోగా అనారోగ్యంబారిన పడినా మెరుగైన వైద్యంఅందించలేకపోతున్నారనే విమర్శలతో టిడిపి అధిష్టానం "న్యాయానికి సంకెళ్ళు" పేరుతో నిరసన తెలియజేయాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో ఆదివారం రాత్రి 7-7.05గంటల మధ్య చేతులకు నల్లరిబ్బన్లు, గొలుసులు ధరించి నిరసన తెలియజేశారు. తిరుపతిలో ఈ కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో అన్ని కేడర్ నేతలు, పార్టీ శ్రేణులు ,రాష్ట్ర, జిల్లా, నగరస్థాయి నేతలు, అనుబంధ సంఘాలనాయకులు కలసి నిర్వహించాల్సి ఉంది. అయితే తిరుపతిలో టిడిపి శ్రేణులమధ్య వర్గపోరు, విభేధాలతో మూడుచోట్ల న్యాయానికి సంకెళ్ళు నిరసన తెలియజేయడం కార్యకర్తల్లో, నగరప్రజల్లో మరింతగా చర్చనీయాంశంగా మారింది. అందరూ కలసి ఒకేచోట ఈ నిరసన తెలియజేయాల్సిన అవసరం ఉన్నా వర్గాలుగా విడిపోయి ఆధిపత్యపోరుతో తమతమ స్థాయిలో నిరసనలు తెలియజేయడం కొసమెరుపు. తిరుపతిలో ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆమె అనుచరులు ఆమె ఇంటివద్ద ఈ వినూత్న నిరసన తెలియజేయగా, తెలుగుయువత నాయకులు రవినాయుడు, ఆర్‌పి శ్రీనివాసులు, మహేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో యువత నాయకులు అన్నారావు కూడలిలో నిరసన తెలిపారు. ఇక పార్టీ పార్లమెంటరీ కమిటీ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, నాయకులు ఊకా విజయకుమార్ ,మదన్ మోహన్, తులసీ, రాజయ్య మరో వర్గంగా విడిపోయి పార్లమెంట్ కార్యాలయం వద్ద చేతులకు సంకెళ్ళతో నిరసన తెలిపారు. ఇలా ఒక కార్యక్రమాన్ని మూడు వర్గాలుగా చేయడంతో పార్టీశ్రేణుల్లో, కార్యకర్తల్లో మింగుడుపడని విషయంగా తయారైంది. తిరుపతిలో పార్టీ కష్టకాలంలోనూ నేతలు, శ్రేణులు కలసినడవకపోవడం నవ్విపోదురుగానీ మాకేంటి అనేలా తయారైంది.

# శ్రీచక్రధారిణీ... బాలత్రిపుర సుందరీదేవీ పాహిమాం...!!

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 15 ప్రభాతవార్త



సమస్తదేవీ మంత్రాల్లోకి గొప్పదైంది శ్రీబాలమంత్రం... శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని శ్రీచక్రాకారంలో నిర్మించారు. మహాత్రిపురసుందరీ దేవి నిత్యం కొలువుండే పవిత్ర శ్రీచక్రంలో మొదటి అమ్నాయంలో ఉండే తొలి దేవత బాలాదేవీ... అలాంటి అమ్మవారు బోయకొండ గంగమ్మ ఆదివారం బాలత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. శక్తిక్షేత్రం బోయకొండలో దసరా మహోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, బాలత్రిపురసుందరీదేవీ అలంకరణ గావించారు. చౌడేపల్లి హనుమాన్‌సేట్, బెంగళూరుకు చెందిన మంజుల, రామోజీగౌడ, రూప, ఉమాపతి, కరుణశ్రీ, శ్రావణ్‌కుమార్, కవితశ్రీ, మునీష్, వేద, బసవరాజ, మాదంవారిపల్లి రత్నమ్మ, వెంకట్రమణలు అలంకరణకు ఉభయదారులుగా వ్యవహించారు. ఆలయ ఆవరణంలో నిర్వహించిన పలు హోమాలు భక్తులను అలరించాయి. దసరా మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని వివిధ రకాల పూలు, మిరుమిట్లు గొలిపే విద్యుత్‌దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యుడు నాగరాజరెడ్డి, పుంగనూరు ఎంపిపి అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఇఒ చంద్రమౌళీశర్మ, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయానికి సంకెళ్ళా?

### సంకెళ్ళతో తెలుగుదేశంపార్టీ నాయకులు నిరసన

శ్రీకాళహస్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం స్థానిక ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద దేశం నాయకులు చేతికి సంకెళ్ళు వేసుకుని తమ నిరసన తెలిపారు. రాష్ట్రానికి సైకో పాలన పోయి విజన్ పాలన రావాలని చంద్రబాబు నిజాయితీ న్యాయస్థానంలో నిరూపితమై త్వరలోనే బయటకు వస్తారని మాజీ ఎంఎల్‌ఏలు సత్రవాడమునిరామయ్య, ఎస్సీవీనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌లు అన్నారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం నారాలోకేష్, నారా బ్రాహ్మణిల పిలుపు మేరకు న్యాయానికి సంకెళ్ళు నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ ఎస్సీవీనాయుడు మాట్లాడుతూ సైకోపోవాలి సైకిల్ పాలన రావాలి అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో సైకో పాలన సాగుతోందని పరిపాలన అరాచకంగా మారిందని వ్యవస్థలను రాష్ట్రంలో చిన్నాభిన్నం చేసిన ఘనత కూడా జగన్‌రెడ్డిదే అన్నారు. త్వరలోనే చంద్రబాబునాయుడు నిజా యితీ న్యాయస్థానంలో నిరూపితమై చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా తిరిగి వస్తారని పేర్కొన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు మాట్లాడుతూ విజన్ ఉన్న చంద్రబాబును అరెస్టుచేసి వైకాపా ప్రభుత్వం తప్పుచేసిందని త్వరలోనే ప్రజలకువైకాపా ప్రభుత్వానికి బుద్ధిచెప్తారన్నారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, స్కిట్ మాజీ ఛైర్మన్ వి.గురుదశరధన్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, రైతు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, బిసి నాయకుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ కౌన్సిలర్లు బషీర్, ప్రసాద్‌నాయుడు, తొట్టంబేడు పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు నారాయణయాదవ్, భాస్కర్‌నాయుడు పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో 175 సీట్లు మావే

### తిరుపతి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నేదురుమల్లి

వాకాడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే రానున్న ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు గెలుపు ఖాయమని, మరోసారి ముఖ్యమంత్రి జగనన్న కావడం తథ్యమని తిరుపతి జిల్లా వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి అన్నారు. ఆదివారం వాకాడులోని నేదురుమల్లి నివాస గృహంలో రాం కుమార్ రెడ్డి స్థానిక విలేకరితో మాట్లాడుతూ జగనన్న చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలే 2024 సంవత్సరంలో 175 అసెంబ్లీ స్థానాలు గెలవడం తథ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని, త్వరలో నాయకులు సచివాలయంలో పాలకులు బస చేయడం జరుగుతుందన్నారు. వెంకటగిరిలో జరిగిన పోలేరమ్మ జాతరలో ఇచ్చిన మాట జగనన్న స్టేట్ ఫెస్టివల్ చేయడం జరిగిందన్నారు. పోలేరమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేకంగా గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డిఎస్ పి ప్రత్యేక చర్యలు చేపట్టి పోలేరమ్మ జాతరకు పూర్తి స్థాయిలో సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రామ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా తెలిపారు. నేటి నుండి జరిగే నవరాత్రులు జరుగుతున్నాయని ప్రత్యేకంగా దసరా శుభాకాంక్షలు ప్రజలకు తెలుపుతున్నట్లు రామ్ కుమార్ రెడ్డి తెలిపారు.



**కాణిపాకంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ ఈఓ వెంకటేశు, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, అర్చకులు**

# కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాల మెడలు వంచాలి

చిత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని ఎన్డీఎ, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాల మెడలు వంచాలని రాష్ట్ర ఎఐటి యుసి ఉపాధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. చిత్తూరు ఎస్టీయు కార్యాలయంలో ఆదివారం ఎఐటియుసి జిల్లా సమితి సమావేశం జిల్లా నాయకులు చంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఎఐటియుసి ఉపాధ్యక్షుడు నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాగులు కోడ్‌లుగా తీసుకురావడాన్ని ఉద్యోగ, కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ముందుకు వెళ్తున్నాయని ధ్వజమెత్తారు. ఆంధ్రుల హక్కు-విశాఖ ఉక్కు అనే నినాదంతో 32 మంది బలిదానంతో సాధించుకొన్న విశాఖ ఉక్కును నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటుపరం చేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో జిల్లా ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య, రాష్ట్ర ఎస్టీయు నాయకుడు గంటామోహన్, జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు దేవరా జులురెడ్డి, రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రేమ, నాయకులు గోపినాథ్ చెందమార్రై, ప్రభావతి, దాసరి చంద్ర, మురళీ, గోవిందస్వామి, మార్కండేయులు, ఆరుణ, కోకిల, ఉషారాణి, రమాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు ఆరోగ్యంపై బలిజసేవాసంఘంచే పూజలు

కుప్పం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా జైలునుంచి బయటకు రావాలని కోరుతూ శ్రీకృష్ణదేవరాయ బలిజసేవా సంఘం అధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ వారికి ప్రత్యేక పూజలు, గోపూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయం వెలుపల టెంకాయలు పగలగొట్టారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు సంఘ నేతలు తెలిపారు. కార్యక్రమాల్లో సంఘం నేతలు గోపీనాథ్, సత్యేంద్రశేఖర్, ఆర్ఆర్రవి, మంజునాథ్, డికెపల్లి మణి, సోమశేఖర్, విసి మంజునాథ్, సోము, వెంకటరమణబాబు, నాను, అనసూయ, త్రివేణి శేఖర్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు 62మంది ఎంపిక

కుప్పంరూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

సాయిమాతా సేవా ట్రస్ట్, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి అధ్వర్యంలో ఆదివారం కుప్పం బాలుర హైస్కూల్లో జరిగిన ఉచిత కంటి వైద్యశిబిరంకు విశేష స్పందన లభించింది. సుమారు 220మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వీరికి రేపు బెంగళూరులో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు, వైద్య బృందం శివరాజ్, ప్రమీళ పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శిగా గజేంద్ర

శాంతిపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



బిజెపి జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శిగా సోగడబల్లకు చెందిన గజేంద్రను నియమిస్తే జిల్లా ఓబిసి అధ్యక్షుడు బాలకృష్ణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈయన నియామకం పట్ల మండల బిజెపి అధ్యక్షుడు కాశీనాథ్ హర్షం వ్యక్తం చేశారు.

## జనసేన పార్టీ బలోపేతంకు చర్యలు

శాంతిపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కిషోర్ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల గురించి చర్చ, టిడిపి,జనసేన పొత్తు తదితర అంశాలపై చర్చించామన్నారు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వివిధ రకాలుగా సేవలు అందిస్తున్న జనసైనికులను ఈసందర్భంగా సత్కరించారు. పంచాయతీ, బూత్ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. సమావేశంలో వామనమూర్తి, రామూర్తి, మధు, హరీష్, సుబ్రమణ్యం, బాబు ప్రసాద్, శ్రీకాంత్, రవితేజ, హరికుమార్, రవీం ద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరన్నవరాత్రులు ప్రారంభం

కుప్పం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



దసరా శరన్నవ రాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయం, కొత్తపేట,పాతపేట శ్రీ వాసవి కన్యకాపర మేశ్వరి ఆలయాలు, శ్రీ పెద్దపల్లి గంగమ్మ, శ్రీ ఊరి గంగమ్మ, శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకారాలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవార్లను ఒక్కోరోజు ఒక్కో అలంకారం చేసి విశేష పూజలు జరుపుతారు. ఉదయం నుంచే ఆలయాలు మహిళలతో కిటకిటలాడాయి. స్థానిక ప్యాలస్ రోడ్‌లో హిందు ధర్మ పరిరక్షణ సమితి అధ్వర్యంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శాంతిపురం :** మండలంలోని సోగడబల్ల శ్రీ గురుమూర్తి ఎల్లమ్మ ఆలయంలో నవరాత్రి వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. ఆరిముత్తనపల్లి శ్రీ పెద్దపులి గంగమ్మ ఆలయంలో సైతం విశేష పూజలు నిర్వహించారు. వరదేపల్లి శ్రీ ఇరుకులమ్మ ఆలయంలో పూజలు జరిపారు. కార్యక్రమాల్లో అర్చకులు కాశీనాథ్ శాస్త్రి, శ్యామశాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు చేపట్టాలి

పెద్దపంజాణి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని పెద్దవెలగటూరు పంచాయతీ సంపల్లికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త అనితపై దాడికి పాల్పడ్డ వరదరాజ, హర్షవర్ధన్ తదితరులపై వెంటనే చర్యలు చేపట్టాలని మాలమహానాడు రాయలసీమ వర్కింగ్ అధ్యక్షుడు కెళవాతి సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఆదివారం దాడిలో గాయపడి పుంగనూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న అనితను పరామర్శించారు. కార్యక్రమంలో మాలమహానాడు నేతలు మంజునాథ్, తిప్పయ్య, రామచంద్ర, వెంకటేష్, రెడ్డెప్ప, నాగరాజు, చెంగలరాయప్ప పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



నెమరువేసుకున్న చిన్ననాటి జ్ఞాపకాలు

వెదురుకుప్పం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఏప్పటికి మరువలేనిదని పలువురు విద్యార్థులు తమ విద్యార్థి దశలో చదువుకున్న కళాశాల తీపి మధుర స్మృతులను జ్ఞప్తికి తెచుకున్నారు. వెదురుకుప్పం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2001 -2003 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు తిరుపతి స్ప్రింగ్ హోటల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సుమారు ఇరవై సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడుతామంటూ తీర్మాణాలు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని సైతం పక్కన పెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. గురువులను సన్మానించారు. ఆత్మీయ కలయికకు కృషిచేసిన డీజీ గపూర్, కోలా జయచంద్ర, కోలార్ సురేష్, అనిల్, వెంటకరత్నం, నాగరాజ్, బాలు, వెంకటేష్ తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పేట భాస్కర్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, రాజనాల, మురళీధర్‌రావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తఖీచేసిన డిఎస్పీ రవికుమార్

వెదురుకుప్పం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోగల పోలీస్ స్టేషన్‌ను ఆదివారం నగరి డిఎస్పీ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు నేరాలకు చెందన రికార్డులు పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పెద్ద పీటవేయాలని చెప్పారు. కేసుల నమోదు పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించకూడదని చూచించారు. మండల పరిస్థితులు నేరాల నియంత్రణ కేసుల రికార్డులు పరిశీలించి వాటి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ సత్యాబాబు, ఎస్ఐ రమేష్ బాబు, పోలీసులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు

వెదురుకుప్పం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల నుంచి ఆయన కడిగిన ముత్యంలా బయటకు రావాలని, ఆరోగ్యంగా ఉండాలని ఆదివారం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. జీడీ.నెల్లూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జీ వియం.థామస్ ఆదేశాల మేరకు మండలంలోని తాటిమాకులపల్లె మసీదులో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ టీడీపీ కార్యదర్శి మోహన్ మురళి మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు కావడం లేదని ఎవరు స్వేచ్ఛగా మాట్లాడి భావాలను కూడా వెలుబుచ్చుకునే హక్కు లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచంలో ప్రతి ఒక్కరు మద్దతూ చంద్రబాబుకు ఉందన్నారు. ఆయన త్వరలో నిర్దోషిగా బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రబాబు రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రజని, నాధముని నాయుడు, భాస్కర్ రెడ్డి, రాజా రెడ్డి, చంగల్రాయ రెడ్డి,రవి, రమేష్, బాబు నాయుడు, రాజగోపాల్, మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జొన్నగురకలలో న్యాయానికే సంకెళ్ళు

తవణంపల్లె, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



మండలంలోని జొన్నగురకల గ్రామంలో టీడీపీ శ్రేణులు ఆదివారం రాత్రి న్యాయానికే సంకెళ్ళు కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమంను నిర్వహించారు. మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్‌తో ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వి.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కృష్ణయ్య, నాయకులు సుధాకర్, స్వర్ణ, కుపేంద్రయ్య, వెంకటేష్, గీత,జమున, రఘుపతి, అంభికాపతి, మహిళలు అధిక సంఖ్యంలో పాల్గొనా ్నరు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## చంద్రబాబు కోసం సంకెళ్ళతో నిరసన

పాలసముద్రం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



జైలులో రిమాండ్‌లో వున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రాత్రి 7 గంటలకు వినాయకగుడి నుండి మండల టిడిపి కార్యాలయం వరకు రాష్ట్ర తెలుగుదేశం ప్రభావశీలుర గుర్తింపు కార్యక్రమం సభ్యులు భీమినేని చిట్టిబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు సంకెళ్ళు ధరించి నిరసన కార్యక్రమంల పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమినేని చిట్టిబాబు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ కుట్రలను దేశానికి చాటేలా ఐదు కోట్ల ఆంధ్రులు ఒక్కసారిగా చంద్రబాబునాయుడుకు సంఘీభావం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల దేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, దేశం నాయకులు ఆరుళ్‌నాధన్, సాంబశివన్, విజయకుమార్, కంఠం ప్రతాప్, తంగరాజు, వెంకటేష్, మీనా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు వెండి సామాగ్రి వితరణ

-అన్నదానానిక రూ.లక్ష విరాళం

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 15 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు ఓ దాత వెండి సామాగ్రిని విరాళంగా అందించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యుడు నాగరాజరెడ్డి, పుంగనూరు ఎంపిపి అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఇఒ చంద్రమౌళీశర్మ ఆధ్వర్యంలో లద్దిగంకు చెందిన శరణ్‌కుమార్‌రెడ్డి, మౌళికలు రూ. 3.50లక్షల విలువ చేయు వెండి తట్ట, రెండు దీపాలు విరాళంగా అందించారు. అదే విధంగా ఉచిత అన్నదాన ప్రసాదానికి విజయనగరం జిల్లా గెరిడికి చెందిన దామోధర్‌రావు రూ. లక్షనందించారు. దాతలకు అమ్మవారి దర్శనానంతరం పవిత్ర తీర్థ ప్రసాదాలిచ్చి సత్కరించారు.

## గోవిందప్పనాయుడు కండ్రిగలో న్యాయానికే సంకెళ్ళా

నారాయణవనం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని అరణ్యంకండ్రిగ పంచాయతీ గోవిందప్పనాయుడు కండ్రిగలో టీడీపీ శ్రేణులు ఆదివారం రాత్రి న్యాయానికే సంకెళ్ళా కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి పి.గిరిబాబు, మాజీ సర్పంచ్ ఎన్.కందస్వామినాయుడు, కిలారి విజయకుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమంను నిర్వహించారు. మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్‌తో ఇబ్బందులకు గురిచేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు జయచంద్రనాయుడు, బాలచంద్రనాయుడు, వెంకటేష్, పి.మురుగయ్య, మునికృష్ణయ్య, శ్రావణకుమార్, వెంకటసాయి, మహిళలు అధిక సంఖ్యంలో పాల్గొనా ్నరు.

## ఘనంగా కలాం జయంతి



చిత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను ఆదివారం జిల్లా ఎస్టీయు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్టీయు కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు దేవరాజులురెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీయు నాయకులు గంటామోహన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం లాంటి ఆదర్శమైన వ్యక్తులు అరుదుగా వుంటారన్నారు. ఆయన తన పూర్తి జీవితంను నిస్వార్థంగా దేశం, సమాజం కోసం అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యాలయంలో ఘనంగా కలాం జయంతి

**చిత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో ఆదివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్‌లు కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు మాట్లాడుతూ అబ్దుం కలాం దేశాభివృద్ధి కోసం శాస్త్రవేత్త, విద్యావేత్త, రాజకీయవేత్త విధులు నిర్వర్తించి అనేక కార్యక్రమాలు చేపట్టార న్నారు. ఆయన చేసిన కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నౌషాద్, నవాజ్‌భాష, రఘు, జీలానీ, జాఫర్, గౌస్, మహబూబ్, ఇస్మాయిల్, షరీఫ్, జమీర్, హరిబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కోటలో న్యాయానికి సంకేళ్లు తెదేపా నిరశన

కోట,అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ సంకేళ్లపేరిట తెదేపా వినూత్న నిరశన కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా కోటలో ఆదివారం రాత్రి తెదేపా తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్.జలీల్ ఆహ్మద్ ఆధ్వర్యంలో నిరశనకార్యక్రమం జరిగింది. చేతులకు తాళ్లు కట్టకుని తమదైన శైలీలో నిరశన తెలిపారు. ఈ సందర్భంగా జలీల్ ఆహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు వెంట మనమంతా ఉన్నామని చాటిచెబుతున్నామని పేర్కొన్నారు, చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై వైకాపా ప్రభుత్వ వైఖరి అమానవీయం, ఆయన ఆరోగ్య సమస్యలపై మానవతాదృక్పధంతో వ్యహరించాలన్నారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఈ నిరశన కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు ఎం.సర్వోతమ్ రెడ్డి, తెదేపా అధికార ప్రతినిధి తిరుమలశెట్ట కోటీశ్వరావు వెంకన్నపాళెం సర్పంచ్ కొకర్ల మదుయాదవ్, కోట పట్టణ అధ్యక్షులు షెక్.షంషద్దీన్, ఎంపిటిసి దార సురేష్, నాయబ్ రసూల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్.మస్తాన్‌బాష కందల బాలకృష్ణయాదవ్,నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు అండగా ఎఐటియుసి

జిల్లా అధ్యక్షులు శివకుమార్

కోట,అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఆటో కార్మికులకు ఎఐటియుసి అండగా ఉంటుందని తిరుపతి జిల్లా ఎఐటియుసి అధ్యక్షులు శివకుమార్ అన్నారు. ఆదివారం కోట మండలం విద్యానగర్‌లోని నూతన ఆటో యూనియున్ స్దానిక ఆటో డ్రైవర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్ల జీవితలతో చెలాగాటం ఆడుతున్నాయని విమర్శించారు. ఆటో డ్రైవర్లు తమ భార్య బిడ్డలను పోషించుకునేందుకు రాత్రి, పగలు రోడ్లుపై ఆటోలను నడుపుతుంటే వారిపై పోలీసులు, మరో పక్క ఆర్.టి.ఒలు దాడులు చేస్తూ అపరాదు రుసం వేస్తున్నారని ఆరోపించారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండు చేశారు.అనంతరం తిరుపతి జిల్లా సిపిఐ కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికుల హాక్కులను పోరాటాల ద్వారా సాధించుకొవాలన్నారు. అనంతరం మరో అతిధి చంద్రయ్య మాట్లాడుతూ ఈ చలనా పేరుతో ఆటో డ్రైవర్లుపై పోలీసులు వేధింపులు ఎక్కవయ్యాన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటియు అధ్యక్షులు నారాయణ,రమేష్, శశధర్, గౌవర అధ్యక్షులు చల్లా భాస్కర్, కుమార్,ప్రధాన కార్యదర్శి, చల్లా శ్రీనాద్, అధ్యక్షులు శేషయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో నూతన ఆటో యూనియున్ ఏర్పాటు

కోట,అక్టోబర్ 15 ప్రభాతవార్త



కోట మండలం విద్యానగర్‌లోని ఆదివారం నూతన ఆటో యూనియున్ ఏర్పాటు అయింది. ఆమేరకు నూతన ఆటో యూనియున్ ఎన్నిక ఎకగ్రీవంగా జరిగింది.అధ్యక్షులుగా మైక్రోటవర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేషయ్య ప్రధాన కార్యదర్శి, చల్లా శ్రీనాద్,( చెందోడు ) గౌరవ అధ్యక్షులు చల్లా భాస్కర్, (చెందోడు) ఉపాధ్యాక్షులుగా మునేయ్య, చంద్రశేఖపురం,అనుక్, సహకార్యదర్శి అనిల్, కోశాధికారి, గిరి, సభ్యులుగా రవి, నాగరాజు,ఏడుకొండులను ఎన్నుకోన్నట్లు తిరుపతి జిల్లా అధ్యక్షులు శివకుమార్ తెలిపారు.అనంతం ర్యాలీగా వెళ్లి విద్యానగర్ సెంటర్‌లో ఎఐసియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ప్రభాకర్, ఎఐసిటియుసి నాయకులు,నారాయణ, చంద్రయ్య, శశిధర్, గౌరవ అధ్యక్షులు చల్లా భాస్కర్, శ్రీనాథ్, శేషయ్య, మునేయ్య, గిరి, తదితరుల పాల్గొన్నారు.

## గురుకులంలో వేళ్లే దారిలో బ్రాందిషాపును ఎత్తి వేయాలి

కోట,అక్టోబర్ 15 ప్రభాతవార్త

కోటలోని అంబేద్కర్ గురుకులం పాఠశాలకు వేళ్లే దారిలో ప్రభుత్వం మద్యం దుకాణాను ఏర్పాటు చేయనునడం సిగ్గు చేటుని విముక్తి చిరుతల కక్షి పార్టీ గూడూరు నియోజకవర్గం ఇన్‌చార్జీ ఆర్.వి.రమణయ్య అన్నారు. ఆయన ఆదివారం కోటలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రజా ఉద్యమం కు వ్యతేరెకంగా అక్కడ బ్రాంది షాపును అధికారులు బలవంతంగా ఏర్పాటు చేస్తే షాపును ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు.వందలాది మంది విద్యార్దులు, వారి తల్లిదండ్రులు గురుకులంకు వచ్చి పోతు ఉంటారని ఆయన గుర్తు చేశారు. ఆ ప్రాంతంలో బ్రాంది షాపు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం తీవ్ర పరిణమాలు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం పునపరిశీలించి విద్యాలయం మార్గమధ్యలో బ్రాంది షాపు ను పెట్టకూడదన్నారు.

## కాశీపేట కూడలిలో వంతెన నిర్మించండి



- కౌన్సిలర్ శంకరయ్య

వెంకటగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

పట్టణంలోని కాశీపేట కూడలిలో బ్రిటీష్ కాలంలో నిర్మించిన కల్వర్టు వలన వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు. ధర్మాపురం చెరువు నుండి నీరు కైవల్యానది వరకు వర్షాకాలంలో వస్తాయని తెలిపారు. కాశీపేట కూడలి వద్ద బ్రిటీషు కాలంలో చెరువు నీరు పోయేందుకు తూము నిర్మించారని, ఈ తూములో చెత్తాచెదారం ఇరుక్కుని నీరు ఇళ్లల్లోకి వస్తున్నట్లు తనకు ప్రజలు చెప్పినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో స్థానికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కల్వర్టు స్థానాల్లో వంతెన నిర్మించాలని కౌన్సిలర్ శంకరయ్య కోరారు.

## భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి అబ్దుల్ కలాం

కోట,అక్టోబర్ 15 ప్రభాతవార్త

మాజీ రాష్ట్ర పతి ,భారతరత్న అవార్డు గ్రహిత, డా.ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు కోట మండలం విద్యానగర్‌లోని శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియాం స్కూల్‌లో జరిగాయి.ముందుగా కరస్పాండెంట్ నీలం సురేంద్రరెడ్డి కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి. ఆయన సేవలను కొనియాడారు. భారత జాతి గర్వించదగిన విలక్షణ వ్యక్తిత్వం, నిరాడంబరమైన జీవనం కలిగిన మరపురాని మహా మనిషి కలాం అని స్వామి వివేకానంద తర్వాత అంతటి వ్యక్తి అబ్దుల్ కలాం అని పేర్కొన్నారు.దేశంలోని యువతలనే కాదు ప్రపంచంలోనే విద్యార్దులకు ఆదర్శంగా ఆయన జన్మదినమైన అక్టోబర్ 15 న ప్రపంచ విద్యార్దుల దినోత్సవం నిర్వహిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో ప్రపంచ విద్యార్థి దినోత్సవం

సూళ్లూరుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కె.శ్రీనివాసులురెడ్డి అబ్దుల్‌కలాం జీవిత చరిత్రను, ఆయన సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. ప్రత్యేక అతిథిగా ఆహ్వానితులైన రిటైర్డ్ ఇస్రో అధికారి రవీంద్రనాథ్.. కలాంతో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ ఎస్ఎల్‌వి రాకెట్ అపజయం నుంచి విజయం సాధించిన ఘనత ఇస్రోదే అని అందుకు కలాం మార్గనిర్దేశనం చేశారని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు తమ భవిష్యత్‌కు బంగారుబాట వేసుకోవాలని కోరారు. వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఉస్మాన్‌బాషా, సురేష్, భాను, రఘురామ్, దీపిక, జయలక్ష్మి పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం

సూళ్లూరుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ బాబుతో నేను కార్యక్రమాన్ని 21, 22 వార్డులలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను చైతన్యపరుస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎజి కిషోర్, శ్రీనివాసులు, నాపా మునిరత్నమ్మ, ఎస్‌కె ఆలి, గోపీకృష్ణ, సిహెచ్ చంద్రయ్య, వెంకట్, సత్యనారాయణరాజు, గుల్జార్, నవీన్, రోహిత్, రాజేశ్వరి, మీనా, దాక్షాయణి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరిమేనిపాడు ఎంపిటిసికి ఎమ్మెల్యే పరామర్శ

ఓజిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఓజిలి మండలం ఆరిమేనిపాడు ఎంపిటిసి గుంటమడుగు రఘురామరాజును సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదివారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఇటీవల హార్ట్ స్ట్రోక్‌కు గురై నెల్లూరు హాస్పిటల్‌లో రఘురామరాజు చికిత్స తీసుకున్నారు. అనంతరం గూడూరులో ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదివారం ఆయనను పరామర్శించారు. సంతోషంగా ఉండాలని, త్వరగా కోలుకొని సంతోషంగా ఉండాలని కోరారు. ఆయన వెంట ఓజిలి మండల వైసీపీ కన్వీనర్ పాదర్తి హరినాథరెడ్డి, జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్, మాజీ ఎఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానిదే బాధ్యత

- టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్

ఓజిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా రాష్ట్రప్రజలు చంద్రబాబునాయుడు పక్షానే నిలుస్తారని టిడిపి సీనియర్ నాయకులు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ అన్నారు. సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు ఏమైనా హాని జరిగితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే బాధ్యత అని చెప్పారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీయలేరన్నారు. రాష్ట్రప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు విడనాడి ఆయనను బేషరతుగా విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత, టిడిపి మినీ మేనిఫెస్టోతో ఖంగుతిన్న జగన్ ప్రజాదరణ కోల్పోయి, ఇక ఓటమి తప్పదని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. 34 రోజులు జైలులో ఉన్నా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ధృఢమైన విశ్వాసంతోనే చంద్రబాబు ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీ బుద్ధి చెబుతారని అన్నారు.

## రాష్ట్రంలో దుర్మార్గ పాలన

- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

నాయుడుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో దుర్మార్గ పాలన సాగుతోందని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం విమర్శించారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని జువ్వలపాలెంలో నిర్వహించిన బాబుతో నేను కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. హరిజనుల ఓట్లతో గద్దెనెక్కి రాష్ట్ర వ్యాప్తంగా 34 మంది హరిజనులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. చంద్రబాబుపై దుర్మార్గంగా ఆలోచించి అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వ సలహాదారుడిగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులందరూ డమ్మీలుగా ఉన్నారని చెప్పారు. ఎన్ని కేసులున్నా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్‌చే రోగులకు పౌష్టికాహారం, దుస్తులు పంపిణీ

గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ గూడూరు వైజిపి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పౌష్టికాహారం, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా క్లబ్ అధ్యక్షులు ఎస్ఎల్ఎన్ స్వామి వ్యవహరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. యువత సేవా కార్యక్రమాలపై మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గోపినాథ్ రెడ్డి, ఫాస్ట్ రీజన్ చైర్మన్ ఆర్వి రావు, మాజీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, పాస్ట్ జోన్ చైర్మన్ మురళి నాయుడు, పసుపులేటి ప్రసాద్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నవగ్రహాల ఆలయం గంగమ్మగుడి వద్ద తెదేపా నాయకుల పూజలు

.శ్రీకాళహస్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండఆలని కేసుల నుంచి సత్వరం బయటపడాలని కోరుతూ ఆదివారం పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ ఆధ్వర్యంలో బిపి అగ్రహారంలో వెలసి ఉన్న నవగ్రహాల ఆలయం మరియు గంగమ్మ ఆలయంలో 34వ వార్డుకు సంబందించిన టిడిపి నాయకులు మురళీ, ఆర్ముగం, శివారెడ్డి, వెంకటరమణ, నాగరాజు, కన్నావరంహరిబాబు, ఎంఎస్‌రెడ్డి ప్రతాప్, దొరబాబు, ఆనంద్‌గౌడ్, సుందరంరెడ్డి, దేశయ్యఆచారి, మస్తాన్‌రెడ్డి, హేమంత్, డిల్లీ, లోకేష్ ఆచారి, మునికృష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న తమ నాయకుడిని అక్రమంగా కేసుల్లో ఇరికించారని ఆయన త్వరలోనే బయటకు రావాలని కోరుతూ 108కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో కంటా రమేష్, కామేష్‌యాదవ్, మిన్నల్‌రవి, ప్రకాష్‌నాయుడు, ప్రసాద్‌రావు, భాస్కర్‌గౌడ్,గంగిరెడ్డి, కాసరం రమేష్, వజ్రంకిషోర్, కృష్ణమనాయుడు, సురేష్‌నాయుడు, భయ్యారెడ్డి, రాజేంద్ర, అంకయ్య, యశ్వంత్, మస్తాన్‌రెడ్డి, ఆనంద్ మరియు తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరుగున పడ్డ ప్రతిభావంతుల్ని ప్రోత్సహిస్తున్నాం

తిరుపతి టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రతిభ ఉండి సమాజానికి సేవ చేస్తూ మరుగున పడ్డ ప్రతిభావంతుల్ని తాము ప్రోత్సహిస్తుంటామని అభిలాష హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు డా. సరోజనమ్మ పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలాం జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని నవంబర్ 15వ తేది ఉదయం 11 గంటలకు స్థానిక ఎస్వీ జూనియర్ కాలేజీ గేటు దగ్గర ఉన్న ఆఫీసర్స్ క్లబ్‌లో కీర్తిశేషులు అయిన దాదాపు 20 మంది మహనీయులకు తాము అబ్దుల్ కలాం అచీవ్మెంట్ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. అందుకుగాను విద్య, వైద్య, నాటక, సినీ, కార్మిక, కర్షక, కవులు, సామాజికవేత్తలు తదితర రంగాలలో ప్రతిభ కనపరుస్తున్న వ్యక్తులు తమకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇతని వివరాలకు 9705313061 సెల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా వారి బయోడేటాలను ఇతర పూర్తి వివరాలను పంపించాలన్నారు. సిని నటులు, కీర్తిశేషులు శ్రీదేవి, శ్రీహరి, సావిత్రి, రాకేష్ (డాన్స్ మాస్టర్), ఎస్పి బాలసుబ్రమణ్యం, సాలూరు రాజేశ్వర రావు, రామానాయుడు తదితర వారి పేర్ల మీద అవార్డులను ప్రధానం చేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆకుల మల్లేశ్వర రావు, గొల్లపూడి తిరుపతి రావు, ఖాదర్ భాష, బి. శ్రీరామ్, కొండా సతీష్ పాల్గొన్నారు.

## తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆత్మీయ సమ్మేళనం

తిరుపతి టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



వినాయక చవితి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా అహర్నిశలు శ్రమించి విజయవంతం చేసిన వినాయక చవితి కమిటీ సభ్యులకు, అలాగే ప్రత్యక్షంగా, పరోక్షంగా సంపూర్ణ సహకారాన్ని అందించిన తిరుపతి నగరంలోని అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కమిటీ సభ్యులు ఊకా విజయ్ కుమార్ ఏర్పాటు చేసి విందు భోజన కార్యక్రమానికి విచ్చేసారు. ఆదివారం తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో నగర ప్రజల, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో ముఖ్యంగా కమిటీ సభ్యుల సహకారంతో ఎటువంటి విఘ్నాలు కలగకుండా విజయవంతంగా వినాయక చవితి పండుగను, నిమజ్జనం కార్యక్రమాన్ని పరిపూర్ణంగా నిర్వహించడం దైవానుగ్రహం అని అన్నారు. రాబోయే రోజులలో వినాయక చవితి పర్వదినాన్ని మరింత అంగరంగ వైభవంగా అందరి సంపూర్ణ సహకారంతో నిర్వహిస్తామని కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులందరూ ముక్తకంఠంతో తెలియజేయడం శుభపరిణామం అని నవీన్ కుమార్ అన్నారు.

## ఘనంగా వాసవీ అమ్మవారి దసరా ఉత్సవాలు

శ్రీకాళహస్తి, అక్టోబర్15 ప్రభాతవార్త



పట్టణంలోని బజారువీధి, ఉప్పువీధిలో వెలసిన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు ఆదివారం నుంచి కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేశారు. అనంతరం గణపతి పూజ, స్వస్తివాచనం నిర్వహించారు. బజారు వీధిలోని ఆలయంలో కమిటీ అధ్యక్షులు జూలుగంటి మురళీకృష్ణ సాధ్యంలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం సంప్రదాయ బద్ధంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉభయదారులు పొట్టి భాస్కర్ గుప్తా, పొట్టి హరీష్‌లు వెంటరాగా సభ్యులతో కలసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉప్పువీధిలోని ఆలయంలో ఉభయదారులు అమ్మవారికి సాంగ్యం తీసుకువచ్చారు. అయితా సాయిబాబా, అయితా చిరంజీవి అయితా శ్రీనివాసులు కుటుంబసభ్యులు అమ్మవారి పూజలకు శాస్త్రోక్తంగా పూజా ద్రవ్యాలను తీసుకువచ్చి సమర్పించారు. ఆలయ శిఖరంపై జెండాను ఆవిష్కరించారు. రోజుకొక్క అలంకరణలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. తొలిరోజు ఉప్పువీధిలోని అమ్మవారు బాల వసవీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో రెండు ఆలయాల్లో వాసవీ ఆర్యవైశ్య సమాజం కమిటీ,మహిళా, యువజనసేవా సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన వారికి ఉచితంగా ప్రసాదాలను పంపిణీచేశారు.

## ఆధ్మాతిక చింతనతోనూ మానసికోత్సాహం సాధ్యం

భగవద్గీత నాల్గవ సప్తాహం ముగింపు సభలో స్వాత్మానేంద్రస్వామి

శ్రీకాళహస్తి,అక్టోబర్ 15 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని శుక్రబ్రహ్మాశ్రమం సారధ్యంలో ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న భగవద్గీత సప్తాహాలు భక్తులనే కాకకుండా సామాన్యులను కూడా ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపధ్యంలో ఏడు రోజుల పాటు నిర్వహించిన నాల్గవ భగవద్గీత సప్తాహం ముగిసింది.ముగింపు సభకు ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు హాజరయ్యారు.ఏడు రోజుల పాటు నిర్వహించిన ధార్మిక సభల్లో వక్తగా ఆధ్మాత్మిక వాది,భగవద్గీతపై అనర్గళంగా వివరణ ఇచ్చే ప్రవచన కర్త స్వాతాత్వానేంద్ర సామిజి రాజవిద్యా-రాజయోగం అనే అంశంపై భక్తులకు వివరించారు. చివరి రోజు ఆదివారం స్వామీజి తన ప్రవచనంలో 'ఎన్ని విద్యలు నేర్చుకున్నా మానసిక ఆనందం అనేది ఆధ్మాత్మిక చింతన ద్వారానే లభిస్తుందన్నారు.మానవుడు తన జీవిత రహస్యాన్ని తన పుట్టుకకు సంబంధించి భగవంతుని ఆంతర్యాన్ని తెలుసుకున్నపుడు సమాజంలో అశాంతి ఉండదన్నారు.ఈ సభలో ఆశ్రమ నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానందగిరి స్వామి గీతను జనంలోకి విస్తృతంగా తీసుకెళ్ళటానికి 'గీతా యజ్ఞాలను' వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు.భారత దేశంలోనే కాకుండా విదేశాల్లో సభలు నిర్వహించి ప్రచారం నిర్వహించారన్నారు. ఆయన ఆశయ సాధనకు తాము గీతా మకరందంలోని అంశాలను క్రోఢీకరించి ప్రజలకు అర్ధమయ్యేరీతిలో 'భగవద్గీత సప్తాహాలను' నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో శాంతి సౌఖ్యాల కోసమే ఈ ప్రయత్నం అని ఆశ్రమ నిర్వాహకులు వివరించారు.ఈ సందర్భంగా ప్రవచన కర్త స్వాతతత్మేంద్రస్వామిని ఆశ్రమం తరపున దుశ్శాలువతో సత్కరించారు.ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశ్రమం సారధ్యంలో నిర్వహిస్తున్న ఆధ్మాత్మిక చింతన కార్యక్రమాలు సమాజాన్ని సన్మార్గంలో నడుపుటకు దోహద పడుతుందన్నారు.శ్రవణం ద్వారా ఆధ్మాత్మిక చింతన పెరిగి మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తుందని పాజిటివ్ ఆలోచనలు లభించి జీవుని సన్మార్గంలో నడుపుతుందన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆశ్రమ సభ్యులు పేట జనార్థన్,రత్నం రెడ్డి, పెరుమాళ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న వైకాపా ప్రభుత్వం

శ్రీకాళహస్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



న్యాయానికి సంకెళ్ళు ఇంకెంతకాలం అంటూ తెలుగుదేశంపార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం నేత నారాలోకేష్, ఆయన సతీమణి నారాబ్రాహ్మణి ఇచ్చిన పిలుపు మేరకు టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు ఉమేష్‌రావు ఆధ్వర్యంలో చేతికి సంకెళ్ళు వేసుకుని, కళ్ళకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సిఎం జగన్‌రెడ్డి పెట్టిన అక్రమ కేసుల నుంచి చంద్రబాబునాయుడును విముక్తి చేయాలని కోరార. తన అధికార బలాన్ని ఉపయోగించి రాజ్యాంగ వ్యవస్థలను లోబరచుకుని రాజకీయాలలలో మరియు వ్యాపారరంగంలో ఉన్న తన ప్రత్యర్థులనుఅణిచివేయడానికి ప్రయోగిస్తున్న అక్రమ కేసుల నుంచి విముక్తి పొందడానికి అవసరమైన న్యాయం సరైన సమయానికి దక్కకుండా న్యాయానికి సంకెళ్ళు వేసిన రాష్ట్ర సిఎం జగన్‌రెడ్డిని గద్దిపెట్టే రోజులు దగ్గర్లోనే ఉందని పార్టీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో దశరధాచారి, మిన్నల్‌రవి, కన్నావరంహరిబాబు,నెమళ్ళూరుబుజ్జి, సుబ్బయ్య, ప్రకాష్‌నాయుడు, గాలిమురళీనాయుడు, ఉమేష్‌రావు, ఖాదర్‌బాషా, బీమాలభాస్కర్, మణి, శేఖర్, రఫి, జిలానీ, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో తెదేపాను ఆపలేరు

తొట్టంబేడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త

అక్రమ అరెస్టులతో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేసినా రాష్ట్రంలో పార్టీకి విశేష ఆదరణ లభిస్తోందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడు అన్నారు. ఆదివారం తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు ఆధ్వర్యంలో చేతికి సంకెళ్ళు వేసుకుని నిరసన తెలిపారు. త్వరలోనే తమ నాయకుడు చంద్రబాబునాయుడు బయటకు వస్తారని త్వరలోనే ప్రజాసేవలో ఉంటారన్నారు.పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు

## గ్రామాల్లో సంస్కృతి సంప్రదాయాలు ప్రతీకలు -పవిత్రారెడ్డి

తొట్టంబేడు, అక్టోబర్ 15 ప్రభాతవార్త



గ్రామాల్లో సంస్కృతి సంప్రదాయాలు ప్రతీకలని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి తనయ బియ్యపుపవిత్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శివనాధపాళెం గ్రామంలో రుక్మిణిదేవి సమేత పాండురంగస్వామి అగ్నిగుండ మహోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించుకున్నారు. ఆమెకు మండల కన్వీనర్ ఉన్నంవాసుదేవనాయుడు స్వాగతం పలికారు. అనంతరం భజన బృందంతో కలసి కోలాటంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజ్ ప్రకాష్, నరేష్; గిరి, దామోదరం, రమణయ్య, సిసింద్రీబాలయ్య, వెంకి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వడమాలపేట, అక్టోబరు 15 ప్రభాతవార్త:



స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం నవరాత్రి ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. పురోహితులు ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. వేదమంత్రాలతో కలశస్థాపన చేశారు. సాయంత్రం మహిళలు లలితా సహస్రనామార్చాన, కుంకుమ పూజలు చేశారు. రాత్రి అమ్మవారిని బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే స్థానిక అలంకాళపరమేశ్వరి ఆలయంలో దసరా సందర్భంగా అమ్మవారికి అభిషేకం చేసి వెండీ కవచాన్ని తొడిగిపూలతో అలంకరించి పూజలు నిర్వహించారు.

## భక్తి ప్రవర్తలతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

పుత్తూరురూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని పలు ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి ప్రవర్తలతో ప్రారంభమయ్యాయి. శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మ రాజుల స్వామి ఆలయంలో మూల ఉత్సవ విగ్రహాలను శ్రీ ఆదిపరాశక్తి, శ్రీ జగన్మాత అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ చైర్మన్ బి.ఎస్.మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయ దాతలుగా ఏ.సత్యనాగ కనక రత్నం, అద్దేపల్లి వెంకటేశ్వరరావు(బజారు వీధి ఆర్‌కే టెక్స్‌టైల్స్) వ్యవహరించారు. అలాగే గ్రామదేవత, ఆరేటమ్మ తపస్సు కామాక్షి, దేవి అలంకరణలో దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ ఆరేటమ్మ ఆలయ కమిటీ సభ్యురాలు జి.లోకేశ్వరి, జెండామాను వీధికిచెందిన జి.రవికుమార్(ఈవో పీఆర్, ఆర్‌డీ) ఎంపీడీవో ఫీసులు వ్యవహరించారు. శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో కామాక్షి దేవి మీనాక్షి అలంకరణలో దర్శనభాగ్యాన్ని కల్పించారు. ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయ దాతగా ఎస్.పార్థసారథి, కీర్తి శేషులు కె.ఎస్.వెంకటేశ్వరులు వ్యవహరించారు. శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉదయం 7 గంటలకు గోపూజ అనంతరం గో లక్ష్మి అష్టోత్తర సహస్రనామార్చన 102 ముత్తయిదువులచే ప్రత్యేక పూజలు చేశారు. మూల ఉత్సవ విగ్రహాలకు దీక్షాబంధన్ అలంకరణ పసుపు అలంకరణతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఓలేటి మహేశ్వరరావు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. రైల్వే క్వార్టర్స్ ఆవరణలో ఉన్న నాగాలమ్మ దేవాలయంలో వినాయక స్వామి సుబ్రహ్మణ్యస్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అలాగే మానసా దేవికి ప్రత్యేక అలంకరణలు చేసి అమ్మవారిని, శ్రీ బాల త్రిపుర సుందరి అలంకరణలో దర్శనభాగ్యాన్ని కల్పించారు. ఉభయ దాతగా అండ్ శ్రీ మనోహరం ఎం.కస్తూరి(విశ్రాంత రైల్వే ఉద్యోగి)లు వ్యవహరించారు. ఓంశక్తి అమ్మవారు వారాహి అలంకరణలో అలంకరించారు. భక్తులు అమ్మవార్లకు కర్పూర హారతులు, మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలంకరణ మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు. పూజలు అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

## గాలి భానుప్రకాష్‌ని పరామర్శించిన విజయపురం టీడీపీ నాయకులు

విజయపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త:



నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్‌ని ఆదివారం మండలంలోని టీడీపీ నాయకులు తిరుపతిలో ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ అంతమయ్యే రోజులు దగ్గర రావడం వలన ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మండల టీడీపీ నాయకులు గుణశేఖర్‌రెడ్డి, మురళీనాయుడు, ఉదయకుమార్‌రెడ్డి, పరందామనాయుడు, రఘుపతినాయుడు, గాలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కలు తొలగించండి

విజయపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త:



రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. పన్నూరు సబ్‌స్టేషన్ తిరుత్తణి మార్గ మద్యంలో పన్నూరు సబ్‌స్టేషన్-కనకమ్మసత్రం, కేశవపురం రోడ్డులోరోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి వాహన రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని కోరుతున్నారు. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వలన ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించడం లేదని, దాని వలన ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## గాలి భానుప్రకాష్‌ని పరామర్శించిన పిచ్చాటూరు టీడీపీనాయకులు

పిచ్చాటూరు, అక్టోబరు 15 ప్రభాతవార్త:



నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ శుక్రవారం వైసీపీ నాయకులు దాడి చేసిన నేపథ్యంలో తిరుపతిలోని స్వగృహంలో సత్యవేడు టీడీపీ ఇన్‌చార్జి డా. హెలెన్‌తో పాటు పిచ్చాటూరు టీడీపీ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి ఆర్.ఆర్.నాయుడు, నాగలాపురం మండల నాయకులు, మాజీ ఎంపీపీ మురళి, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు విజయకుమార్, పురుషోత్తంనాయుడులు పరామర్శించారు.

## గాలి భానును పరామర్శించిన సత్యవేడు తెదేపా నేతలు

సత్యవేడు, అక్టోబర్ 15, ప్రభాతవార్త :



తెలుగు దేశం పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్‌పై వైకాపా కార్యకర్తలు దాడికి యత్నించడం అమానుషమని సత్యవేడు ఇన్‌ఛార్జ్ డాక్టర్ హెలెన్ అన్నారు. నగరి ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించేందుకు వెలుతున్న తెదేపా నేతలపై వైకాపా కార్యకర్తలు భౌతిక దాడులకు దిగడం, కారును ధ్వంసంచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె తెలిపారు. ఆదివారం తిరుపతిలో గాలి భానును కలిసి శాలువాతో సత్కరించి పరామర్శించారు. నగరి ఘటనకు కారకులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ నిర్వాహణ కార్యదర్శి రవినాయుడు, విజయ్ కుమార్, పురుషోత్తం, మురళి, ఛాంద్ భాషా, సాయి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ స్కేటింగ్, రోల్ బాల్ పోటీలు

తిరుపతి (క్రీడా), అక్టోబర్ 15, ప్రభాతవార్త



తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శని, ఆదివారం రెండు రోజులు పాటు జరిగిన జిల్లా స్థాయి స్కూల్ రోల్ బాల్, స్కేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని మూలం నుంచి క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్కూల్ గేమ్ సెక్రెటరీ విజయ్ కుమార్, రోల్ బాల్, స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోల్ బాల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జి. ప్రతాప్, సెక్రెటరీ అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా స్కేటింగ్, రోల్ బాల్ కోచ్ విజి ప్రేమనాథ్, మాజీ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ బాబు, పిఈటిలు నారాయణరెడ్డి, శ్రీధర్, రూప్ కుమార్, గణేష్, ఇతర కోచ్‌లు పాల్గొన్నారు.

### విశ్వం స్కూల్ వేదికగా ఘనంగా రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ 2కె 23 పోటీలు

తిరుపతి (క్రీడ), అక్టోబర్ 15, ప్రభాతవార్త



తిరుపతి జీవకోనలోని విశ్వం హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ 2కె 23 పోటీలు ఘనంగా జరిపాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, డాలర్స్ గ్రూపు అధినేత దివాకర్ రెడ్డి, విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి తిరుపతి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీధర్, కరాటే సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం. విజయన్, క్యాండోర్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగశ్వేత, ఒలంపిక్ సంఘం కోశాధికారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారని టోర్నమెంట్ నిర్వాహకులు రత్నాకర్, వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ పరిమితికి మించి మనం తీసుకునే ఆహారం విషంలాగా పని చేసి తద్వారా లేనిపోని జబ్బులు మన శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. సమతుల ఆహారం తీసుకుని సరైన వ్యాయామం చేయడం ద్వారా ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజం మనం చూడవచ్చునని తెలిపారు. మరో ముఖ్య అతిధి డాలర్స్ గ్రూపు అధినేత దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఆత్మరక్షణ కోసం మాత్రమే కాకుండా క్రమశిక్షణ కొరకు తప్పకుండా కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని, ఇలాంటి క్రీడా పోటీలకు సహాయం చేయడానికి తమ డాలర్స్ సంస్థ ముందుంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు మూడు వందల మంది క్రీడాకారులు, కరాటే శిక్షకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాయానికి సంకెళ్ళు.. టిడిపి వినూత్న నిరసన

చంద్రగిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

న్యాయానికి సంకెళ్ళు అంటూ చేతులను బంధించుకుని టిడిపి నాయకులు, కార్యకర్తలు వినూత్నరీతిలో నిరసన వ్యక్తం చేశారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు.. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం రాత్రి టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో న్యాయానికి సంకెళ్ళు పేరిట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం రోజుకు 18 గంటలు పనిచేసిన ఒకప్పటి ముఖ్యమంత్రిని అక్రమ కేసులతో అరెస్ట్‌చేసి అన్యాయంగా జైల్లో పెట్టడం దారుణమన్నారు. అన్యాయం రాజ్యమేలితే న్యాయానికి సంకెళ్ళు పడతాయనేందుకు నిదర్శనమే చంద్రబాబు అరెస్ట్ అంటూ దుయ్యబట్టారు. యావత్ ప్రజానీకం చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగు సుధ, గౌస్‌భాషా, సక్కూర్ ధనంజయ రెడ్డి, ఏజి పల్లి బాల, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, దేవీలాల్, బెల్లంకొండ రమేష్ రాయల్, మండలం లోకేష్ రాయల్ రాయల్, హుసేన్, డిష్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## తిరుపతి అభివృద్ధికి టిటిడి ఐదు శాతం నిధులు కేటాయించాలి

పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు

తిరుపతి రవాణా, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తిరుపతి అభివృద్ధికి టిటిడి తన వార్షిక బడ్జెట్లో ఒక్క శాతం నిధుల కేటాయించడానికి కాంగ్రెస్ పార్టీగా ఆహ్వానిస్తున్నామని, అయితే దీన్ని కనీసం ఐదు శాతంగానైనా పెంచాల్సిన అవసరం ఉందని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ఆదివారం డిమాండ్ చేసారు. అలాగే ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ నిధుల కేటాయింపు నిర్ణయం మారకుండా సరైన జాగ్రత్తలు ప్రస్తుత పాలకమండలి తీసుకోవాలని కోరారు. బిజెపి, టిటిడి నిధుల కేటాయింపు నిర్ణయాన్ని తన స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూడటం సరికాదు. తిరుపతి నగరం అన్ని రకాల మౌలిక వసతులతో అభివృద్ధి చెందితే నగర ప్రజలకే కాకుండా తిరుపతికి చేరుకునే శ్రీ వారి భక్తులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం టిటిడి ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయింపులో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. దాదాపు 4000 మంది రిటైర్డ్ ఉద్యోగులు టిటిడిలో పనిచేస్తూ శ్రీవారి భక్తులకు సేవలు అందించిన విషయాన్ని మర్చిపోకూడదన్నారు. ప్రస్తుత ఉద్యోగస్తులతో సమానంగా రిటైర్డ్ అయిన వారిని కూడా గుర్తించి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేసారు.

## ఆర్టీసి బస్సులకు ప్రత్యేక పూజలు

తిరుపతి రవాణా, అక్టోబర్ 15, ప్రభాతవార్త

తిరుమల వెంకటేశ్వర స్వామి వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సెంట్రల్ బస్టాండు,



తిరుపతిలోని ఏడుకొండల బస్టాండు, తిరుపతి రైల్వే స్టేషన్, శ్రీ బాలాజీ బస్ స్టేషన్, అలిపిరి ప్రాంగణాలలో ఆర్టీసీ బస్సులకు సోమవారం ప్రత్యేక పూజలు చేసి తిరుమలకు భక్తుల రవాణాను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా రవాణా అధికారి టి. చెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయాత్పూర్వం ప్రతి బస్సు ప్రాంగణాలలో మూడు బస్సుల చెప్పున పుష్పాలతో అలంకరించి పూజలు చేసారు. అనంతరం అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం పై బస్సుల్లో తొలిగా ఎక్కిన ఒక్కో జంటకు దుస్తులు (చీర, పంచె) సిఎంఆర్ షాపింగ్ మాల్ వారి సహకారంతో బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం. భాస్కర్, ఏటిఎం రామచంద్రనాయుడు, అలిపిరి డిపో మేనేజర్ సింగం హరిబాబు, అన్ని అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని ప్రభోదించిన మానవతావాది అబ్దుల్ ఖలాం

బిజెపి సాంస్కృత విభాగ అధ్యక్షులు గూండాల గోపినాథ్

తిరుపతి రవాణా, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మానవత్వాన్ని ప్రభోదించిన మానవతావాది అబ్దుల్ ఖలాం అని బిజెపి సాంస్కృత విభాగ అధ్యక్షులు గూండాల గోపినాథ్ పేర్కొన్నారు. ఆదివారం డా. అబ్దుల్ ఖలాం జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, మానవతావాదిగా కులమత భేదాలను మరచి భారతీయ సంస్కృతికి అద్దంపట్టిన స్వాభిమాని డా. అబ్దుల్ ఖలాం మన రాష్ట్రపతిగా దేశానికి పలు సేవలు అందించిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిపల్లి మునికృష్ణయ్య, టి. సుబ్రమణ్యం రెడ్డి, కెవెన్ రాజా, కేశవులు రెడ్డి, సురేష్ స్వామి, షరీప్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు ఎమ్మెల్యే ఆరోగ్యంపై మంత్రి పెద్దిరెడ్డి ఆరా

నారాయణవనం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి నాలుగు రోజుల క్రితం విజయవాడలో చాతినొప్పి రావడంతో హుటా హుటీనా చెన్నై అపోలో ఆస్పతిలో ఎమ్మెల్యే తనయుడు, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్ చేర్చారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే ఆరోగ్యంపై ఆరా తీశారు. ఆదివారం తిరుపతిలోని మంత్రి నివాసంలో కలిసిన ఎమ్మెల్యే తనయుడు సుమన్‌కుమార్‌తో ప్రత్యేకంగా ఎమ్మెల్యే ఆరోగ్యం గురించి చర్చించారు. మీ తండ్రి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని, త్వరగా ఆయన కోలుకొని ప్రజాసేవలోకి మళ్లీ రావాలని ఆకాంక్షించారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## ఉత్తమ కవితకు గిడ్డకింద మాణిక్యంకు జాతీయ అవార్డు

నారాయణవనం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



మండలంలోని బ్రాహ్మణతాంగేల్ గ్రామానికి చెందిన గిడ్డకింద మాణిక్యంకు ఉత్తమ కవితకు భోయి భీమన్న జాతీయ పురస్కారంతో ఉషోదయ పౌండేషన్ తిరుపతి వారు ఆదివారం అందజేశారు. జాతీయ స్థాయిలో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని తన కవితలను చదివి వినిపించారు. సామాజిక స్పృహతో వ్యాసం, కథ, సమీక్ష, వచన కవిత రచన వంటి బహుళ ప్రక్రియల్లో సాహితీ సేద్యం చేస్తున్న మాణిక్యంకు ఉత్తమ కవి అవార్డుకు ఎంపిక చేసినట్టు ఆ ఫౌండేషన వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ధనాజీ ఉషారాణి తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా వుందని మాణిక్యం తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సాహితీ రచనలకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## బాబు ఆరోగ్యం కుదుట పడాలంటూ పూజలు

నారాయణవనం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు, ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు ఆరోగ్యం కుదట పడాలంటూ నారాయణవనంలోని భద్రావతీదేవి సమేత భావనా రుషీ ఆలయంలో టౌన్ పార్టీ అధ్యక్షుల అచ్చుకట్ల హరి ఆధ్వర్యంలో పూజలను చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం కుదట పడడంతో పాటు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మండల టిడిపి అధ్యక్షులు ఎన్ భాస్కరన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునిబాబు, చంద్రశేఖర్, వెంకటేష్, దామురెడ్డి, మునిరాజు, రమణయ్య, శేఖర్, మోహన్, బాబు, సొరకాయులు, ఆలీ, అన్నామలై, మునిప్రసాద్, చెంచయ్య, నాధముని, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సోషల్ మీడియా వర్క్‌షాపులో పాల్గొన్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

పుత్తూరురూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త:



పుత్తూరు మున్సిపాలిటీలో ఆదివారం సోషల్ మీడియా వర్క్‌షాపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి రోజా సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సోషల్ మీడియా జగనన్నకి సైనికుల కాదు వైసీపీ పార్టీకి గుండుకాయని, మన జగనన్న చేస్తున్న అభివృద్ధిని సంక్షేమలను ప్రజల వద్దకి ముందుకు తీసుకెళుతున్నసోషల్ మీడియా వర్గానికి అలాగే నా అభినందనలు. నగరిలో రోజమ్మ చేస్తున్న అభివృద్ధి పనులు కూడా ప్రజల వద్దకి తెలియపరచడమే దయంగా పని చేయాలని, ఈ సారి కూడా మళ్లీ జగనన్న సీఎంగా అలాగే నగరిలో రోజమని ఎమ్మెల్యేగా మనమందరం కలసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నగరి నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అలంకారంలో మరగదాంభిగా దేవి

కాణిపాకం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో ఆదివారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు మరగదాంభిగా అమ్మవారు చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళవాయిద్యాల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నారాయణవనం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని అమ్మవారి ఆలయాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమైనది. మొదటి రోజుల అమ్మవార్లు బాలత్రిపురసుందరి అలంకరణలో భక్తలకు దర్శనం కల్పించారు. అరణ్యంకండ్రిగ పంచాయతీ పరిధి కైలాసనాధకోనలో వెలసిన కామాక్షాంభిగా అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగ ంగా మొదటిరోజు ఆదివారం ఉదయం బాలత్రిపురసుందరి అమ్మవారి అలంకరణలో దర్శనమిచ్చారు.

## నేడు డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత పేర్కొన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అక్టోబర్ 16వ తేది సోమవారం ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదే విధంగా అర్జీలు, ఫిర్యాదులు ఇచ్చే వారికి కోసం ఉదయం 10.30 నుంచి స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసే వారు 0877 - 2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ హరిత తెలిపారు.

# చంద్రబాబు అరెస్ట్‌ను నిరశిస్తూ న్యాయానికి సంకెళ్లు

**- కుప్పంలో చేతులకు సంకెళ్లు.. నల్లగుడ్డలు.. తాళ్లు కట్టుకుని నినాదాలు !!**



కుప్పం, అక్టోబర్ 15 ప్రభాతవార్త : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆదివారం రాత్రి కుప్పంలో తెదేపా శ్రేణులు న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్న నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని, నల్లగుడ్డలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ స్కిల్ స్కాం పేరిట చంద్రబాబును కుట్రతో అరెస్ట్ చేసి 37 రోజులుగా జైలులో ఉంచారన్నారు. జైలులో చంద్రబాబు సైతం కొంత అనారోగ్యం బారిన పడడం ఆందోళనకరమన్నారు. చంద్రబాబు, యువనేత నారా లోకేష్‌లకు జనం బ్రహ్మరథం పడుతున్నారని తట్టుకోలేక వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చంద్రబాబుకు అభివృద్ధి తప్ప అవినీతి తెలియదని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్రనేత గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, నేతలు డికెపల్లి మణి, రవి, జిమ్‌దాము, జాకీర్, జయరాంనాయుడు, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

**కుప్పంరూరల్ :** తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట్‌కునిరసనగా మండలంలోని వసనాడులో మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ అధ్వర్యంలో న్యాయానికి సంకెళ్లు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యా నికి సంకెళ్లు ఈ రాష్ట్రంలో ఇంకెన్నాళ్లు అని ప్రశ్నిం చారు. అలాగే చెక్కునత్తం పంచాయతీ అడవిముల కలపల్లిలో రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి అధ్వర్యంలో న్యాయా నికి సంకెళ్లు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు చేతులకు రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యుడు వినోద్ పాల్గొన్నారు. వానగుట్టపల్లిలో జిల్లా నేత రాజగోపాల్, శివకుమార్, స్వాతి తదితరులు నిరసన తెలిపారు. పైపాళ్యం, సదుమూరుతో పాటు వివిధ పంచాయతీల్లో దేశం నేతలు నిరసనలు తెలిపారు.

శాంతిపురం : తెదేపా అధినేత చంద్రబాబు అరెస్ట్‌ను ఖండిస్తూ శాంతిపురంలో దేశం నేతలు న్యాయానికి సంకెళ్లు పేరిట నిరసన తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నేతలు విశ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, మణి, గణేష్, ఫల్గుణ, చంద్ర, గోపాల్, రూప, నామాలప్ప, బాలకృష్ణ, పార్టీ విభాగాల నేతలు పాల్గొన్నారు.

## కలశస్థాపనతో ప్రారంభమైన శరన్నవరాత్రులు



సూళ్లూరుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులు కలశస్థాపనతో ఆదివారం ప్రారంభమయ్యాయి. కాళంగినది నుంచి పవిత్ర జలాలు తీసుకొచ్చి కలశాలు నింపి కలశస్థాపన పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఉభయకర్తలు బీరక వెంకటరాంబాబు దంపతులు ఈ కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం అమ్మవారికి చండీయాగం నిర్వహించారు. నాగేశ్వరరావు, రాధా దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్, ఎంఎం పద్మజ, ఒలేటి బాలసత్యనారాయణ, ఎస్.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీష్‌పాలన గుర్తుచేసేలా వైసిపి తీరు

**-న్యాయానికి సంకెళ్ళు పేరుతో టిడిపివినూత్న నిరసన**



తిరుపతి,అక్టోబర్ 15ప్రభాతవార్త: టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ న్యాయానికి సంకెళ్ళు పేరుతో చేతులకు నల్లరిబ్బన్లు, గొలుసులు కట్టుకుని టిడిపి నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. రాష్ట్రంలో వైసిపి పాలన గత బ్రిటీష్‌పాలనను తలపించేలా ఉందని, ఈ జగన్ ప్రభుత్వం కక్షకుట్రలతో పాలన సాగిస్తూ ప్రజలను,ప్రతిపక్షనేతలను భయపెడుతోందన్నారు. నాలుగేళ్ళన్నరేళ్ళలో ప్రజాసమస్యలు పట్టించుకోకుండా ,ఇచ్చిన హామీలు అమలుచేయకుండా వైసిపి నేతలు వారి అభివృద్ధిని చూసుకొంటున్నారని మండిపడ్డారు. చంద్రబాబును అక్రమ కేసుల్లో ఇరికించి నిజాయితీకి సంకెళ్ళు వేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి నేతలు, సిఎం జగన్ వ్యవహారం, పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజాగ్రహం చవిచూడక తప్పదని టిడిపి నేతలు హెచ్చరించారు. న్యాయానికి సంకెళ్ళు పేరుతో టిడిపి నేతలు ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఇంటివద్ద పార్టీశ్రేణులు సూరాసుధాకర్‌రెడ్డి, పులిగోరు మురళి, రామ్మూర్తి రాయల్, ఆర్‌సి మునికృష్ణ, సదాశివం, వట్టికుంట చిన్నబాబు, బుల్లెట్‌రమణ, దంపూరి భాస్కర్‌యాదవ్, సింగంశెట్టి సుబ్బరామయ్య,మహిళా నేతలు చేతలకు నల్లరిబ్బన్లు కట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. అలాగే తెలుగుయువత రవినాయుడు, కరణం సందీప్,హేమంత్‌రాయల్, జ్ఞానశేఖర్ తదితరులు అన్నారావు సర్కిల్‌లో న్యాయదేవత చిత్రపటం ఉంచి నిరసన తెలిపారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ న్యాయానికి సంకెళ్ళు కార్యక్రమం



తిరుపతి టౌన్, అక్టోబర్ 15 ప్రభాతవార్త : తెలుగు దేశం పార్ట జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పిలుపు మేరకు నారా చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ న్యాయానికి సంకెళ్ళు కార్యక్రమం టిడిపి స్టేట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దశరధ వాసు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కావనూరు దళితవాడలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని చేతికి నల్ల గుడ్డతో కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు జి. సుబ్రమని, మాజీ ఎంపిటిసి జగన్, శ్రీవల్లి, సర్పంచ్ మహేష్, ప్రకాష్, చిరంజీవులు, భాస్కర్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## న్యాయానికి సంకెళ్లు పేరిట గేటు పుత్తూరులో నిరసన



పుత్తూరు, అక్టోబరు 15 ప్రభాతవార్త: చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ లోకేష్ పిలుపు మేరకు నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు న్యాయానికి సంకెళ్లు పేరిట పుత్తూరు మున్సిపాలిటీ రాత్రి గేటు పుత్తూరులో చేతికి రిబ్బన్లు కట్టుకుని నిరసన టీడీపీ కుటుంబ సభ్యులు తెలిపారు. పుత్తూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ధనపాల్, 4వ వార్డు కౌన్సిలర్ కేశవ ఆచారి, రాష్ట్ర బీసీ సాధికార సమితి సభ్యులు ఎం.వి.అన్బు, తెలుగు యువత మీడియా కో-ఆర్డినేటర్ డి.జి.ధనపాల్, ముస్లిం మైనారిటీ నాయకులు నబీ మస్తాన్, రఫీ, పట్టణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మోహన్‌రాయల్, టీడీపీ సీనియర్ నాయకులు సొరకాయలరాజు, పి.మోహన్, కేశవ, వేలు, సోము, పాండు, బాలకృష్ణ, యువత సభ్యులు యుగంధర్, రాజేంద్ర, కృష్ణ, నటరాజ్, ఆకాష్, విజయ్, జిత్తు తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో వైభవంగా అర్జున తపస్సు



తవణంపల్లె, అక్టోబర్ 15 ప్రభాతవార్త: మండల కేంద్రం తవణంపల్లెలో జరుగుతున్న మహాభారత యజ్ఞం కార్యక్రమంలో భాగంగా ఆదివారం అర్జున తపస్సు కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. గ్రామంలో ఈనెల 2 నుండి 118వ మహాభారత యజ్ఞం కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా మహాభారత యజ్ఞంలో అతి ముఖ్యమైన ఘట్టమైన అర్జునతపస్సు కార్యక్రమంను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కురుక్షేత్ర యుద్ధంలో కౌరవులతో యుద్ధం చేసేందుకు పాండవ మధ్యముడైన అర్జునుడు శ్రీకృష్ణుని సలహా మేరకు మహాశివుని ప్రసన్నం చేసుకుని పాశుపతాస్త్రం పొందడానికి తపస్సు చేసే ఘట్టం ఆధారంగా ఈఉత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం ద్రౌపది అమ్మవారిని బహుదానదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుమారు 50 అడుగుల ఎత్తైన తపస్సుమాను వద్దకు తీసుకువచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అర్జున వేషదారి పరమేశ్వరుడిని ప్రార్థిస్తూ పద్యాలు పాడుతూ ఒక్కో మెట్టు ఎక్కారు. అనంతరం వెంట తీసుకెళ్ళి నిమ్మకాయలు, వీభూది పండ్లను భక్తులపైకి చల్లారు. దీనితో నిమ్మకాయలు, వీభూది పండ్లకోసం భక్తులు ఎగబడ్డారు. ఈకార్యక్రమంలో మహా భారత నిర్వహకులు, తవణంపల్లె పరిసర గ్రామాలకు చెందిన చెందిన భక్తులు పాల్గొన్నారు

## బాల త్రిపుర సుందరిగా ముత్యాలమ్మ



బంగారుపాళ్యం, అక్టోబర్ 15 ప్రభాతవార్త: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి బాల త్రిపుర సుందరిగా ముత్యాలమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా బంగారుపాళ్యంకు చెందిన రుద్రప్ప, రిటైర్డ్ ఎఎస్ఐ రామానాయుడులు వ్యవహరించారు. మూల విరాట్ అమ్మవారికి ఆలయ అర్చకులు మురళీ గురుకుల్, కార్తీక్ గురుకుల్‌లు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో అమ్మవారి ఉత్సవమూర్తికి బాల త్రిపుర సందరిగా అర్చకులు అలంకరణ చేశారు. ఆలయ ధర్మకర్త ఎంబి కృష్ణమూర్తి, ఇతర భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకొన్నారు. అలాగే బోయకొండ గంగమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త రాధామ్మ కృష్ణప్పలు ఉభయదారులుగా వ్యవహరించి దసరా బ్రహ్మోత్సవ పూజలు ప్రారంభించారు.

## అంత్రాలయంకు 2.50 కోట్లుతో వెండి వాకిలి నిర్మాణం

కాణిపాకం, అక్టోబర్ 15 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు పెట్టైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ప్రధాన ఆలయం అంత్రాలయం ద్వారానికి 2.50 కోట్లు రూపాయల వ్యయంతో వెండి వాకిలి నిర్మాణానాకి దాతలు ముందుకు వచ్చారు. గత ఏడాది క్రితం దాతలు ప్రవాస భారతీయులైన ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌ల సహకారంతో సుమారు 9.06 కోట్లు రూపాయల వ్యయంతో ప్రధాన ఆలయం పునర్నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసి ఆగస్టు 21న మహా కుంభాభిషేకంను నిర్వహించిన విషయం విధితమే. అలాగే నూతన ప్రధాన ఆలయంలో అంత్రాలయం వెండి వాకిలి నిర్మించడానికి దాతలు ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌లు ముందుకు వచ్చారు. సుమారు 355 కిలోల వెండితో 2.50 కోట్లు రూపాయలు వెచ్చించి వెండివాకిలి నిర్మించనున్నారు. ఈమేరకు వెండి వాకిలి నిర్మాణానికి దాతలు ఆలయ అధికారులకు ఆదివారం అంగీకారం తెలియజేశారు. ఈమేరకు ఆలయంలో అంగీకార పత్రంలో ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈపనులను త్వరలో ప్రారంభించనున్నట్లు దాతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ వెంటటేశు, దాత గుత్తికొండ శ్రీనివాస్, వారి ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, దేవస్థానం సీఎఫ్ఓ నాగేశ్వరరావు, ఈఈ వెంకట నారాయణ, ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "అద్భుతాల వలయం-శ్రీవారి ఆలయం"





ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:



కలియుగవైకుంఠంగా భాసిల్లుతున్న సప్తగిరు ల్లోని తిరుమలక్షేత్రంలో ఏడుకొండల వేంకటే శ్వరస్వామి సాల గ్రామ శిలారూపంగా కొలువై ఉన్న ఆనందనిలయం అందరినీ సమ్మోహన పరిచే అద్భుతాల వలయం. వక్షస్థల శ్రీమహా లక్ష్మితో స్వయంవ్యక్తరూపంలో ఆవిర్భవించాడు. శిరస్సున కిరీటంతో, యజ్ఞోప వీతంతో, నడుముకు నందకఖడ్గంతోపై కుడి ఎడమరెండు చేతుల్లో శంఖు చక్రాలను ధరించి కింది కుడిచేతిని వరదముద్రలో ఉంచి తన పాదద్వయాన్ని శరణు వేడమన్నట్లుగా చూపిస్తు న్నాడు. అలాగే క్రింద ఎడమచేతిని నడుముపై వుంచి కటి హస్తంతో మోకాళ్ళను చూపుతున్నాడు. విచిత్రమైన ఈ భంగిమలో తాను నిలిచి ఉన్న ఈ చోటే సాక్షాత్తు శ్రీవైకుంఠం,అంతేగాక నా ఈ పాదాలను శరణువేడితే చాలు. అలాంటివారికి "సంసార సాగర సముత్తరణైక సేతో"అన్నట్లు సేతువునై అగాధమైన సంసారసముద్రాన్ని మోకాళ్లబంటిగా చేసి సులువుగా దాటిస్తానంటూ "కటిహస్తం"తో మీ వరాలన్నింటినీ ఇస్తానంటూ "వరదహస్తం "తో చూపుతూ ఒక సొంపైన భంగిమలో నిలిచి ఉ న్న స్వామి శ్రీనివాసుడు. "ఉత్సవాల దేవుడు"

## నాదనీరాజనం వేదికపై వేదఘోష



తిరుమల, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: దేవదేవుని నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎస్వీ ఉన్నత వేదాధ్యయనసంస్థ, ఎస్వీరికార్డింగ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు జరిగే వేదఘోష ఆదివారం ఉదయం నాదనీరాజనం వేదికపై మొదలైంది. బ్రహ్మోత్సవాల్లో ఈ తొమ్మిదిరోజులు వేదవిద్యార్థులు చతుర్వేదాలతో వేదఘోష వినిపిస్తారు. వేదాలు ఏ ఒకవర్గానికి మాత్రమే పరిమితం కావని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, మానవీయ విలువలతో సుసంపన్నమైన జీవితాన్ని గడపడానికి అవసరమని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో నవరాత్రి కొలువు ప్రత్యేకం

తిరుమల, అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి: దేవదేవునికి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా నవరాత్రి కొలువు నిర్వహించారు. తొలిరోజు పెద్దశేషవాహనసేవ ఊరేగింపు తరువాత ఆలయంలో ఒకగంట పాటు ఆలయంలోపల రంగనాయకుల మండపంలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వారిని పెద్దశేషవాహనంపై ఆశీనులు చేసి ఈ కార్యక్రమం నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు దూపం, దీపం, అర్ఘ్యం, పాదం,ఆచమనీయం సమర్పించి శోడషోపచారాలు చేశారు. రంగనాయకుల మండపంలో బొమ్మల కొలువు ఆకట్టుకుంది.

## సూళ్లూరుపేట చెంగాళమ్మకు గొల్లలమొలువు నుంచి సారె

తడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని ప్రసిద్ధి చెందిన శ్రీచెంగాళమాతా పరమేశ్వరి





ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం రోజున తడ మండలం గొల్లలమొలువు నుంచి ఆడపడుచు సాంగ్యం తీసుకెళ్లారు. చెంగాళమ్మ ఉత్సవాలలో ప్రతిరోజు ఒక్కో ప్రాంతం నుంచి సారె తీసుకెళ్లడం ఇటీవల ఆనవాయితీగా మారింది. ఆదివారం ఈ ఉత్సవాలు మొదలయ్యాయి. తడ మండలం కొండూరు పంచాయతీ పరిధిలోని గొల్లలమొలువు గ్రామస్థులు ప్రతిఏడులాగే ఈ సారి కూడా సాంప్రదాయబద్ధంగా అమ్మణ్ణికి సారె తీసుకెళ్లారు. ఆలయ అధికారులు, కొందరు పాలక మండలి సభ్యులు గొల్లలమొలువుకు వచ్చి స్థానికులతో కలిసి పూజలు చేశారు. అనంతరం అక్కడి నుంచి రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ సారె మోసుకొని వెళ్లారు. గొల్లలమొలువు గ్రామపెద్దలు, పలువురు మహిళలు, వారి బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో టిడిపి చేతికి సంకెళ్లు కార్యక్రమం



సూళ్లూరుపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలో ఆదివారం రాత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా చేతికి సంకెళ్లు కార్యక్రమాన్ని తిరుపతి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును దేశ ప్రజలంతా తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి చంద్రబాబునాయుడిని జైలు నుంచి విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ఆందోళనలు పార్టీ ఆధ్వర్యంలో తీవ్రతరం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీమంత్రి పరసా రత్నం, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, వేనాటి జనార్ధన్‌రెడ్డి, కామిరెడ్డి మురళీరెడ్డి, చిట్టేటి పెరుమాళ్లు, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

కోట, అక్టోబర్ 15 ప్రభాతవార్త: కోటలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం కోటమ్మ తల్లి మహాకాళిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. కోటమ్మ తొమ్మిదిరోజుల పాటు పలు అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కోటలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీబాలత్రిపురసుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది

**DOCUMENT MISSING**

I,**SARTHAJ BEGAM** , W/o Patan Amjad Khan, D.No.18-2-133/A, Ashok Nagar, Tirupati City and District AP. I have lost following Original Sale Deed House Document at House to Sreedevi Compled Xrox Shop, Tirupati. The details of lost documents are Doc. No 4824/2012 dt 27.07.2012, and 6326/2012 dt 22.09.2012. If any body found said document, please handover to above address.

# ఒక్క చాన్స్‌తో వైకాపా నయవంచన

**-కుటుంబ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి**

**- ఓట్ల ప్రక్రియకు కేంద్రంగా ఎమ్మెల్యే కార్యాలయం**

**- చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి పులివర్తి నాని**



తిరుపతిరూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నయవంచనకు పాల్పడుతుందని చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆరోపించారు. ఆదివారం పుదిపట్ల గ్రామ పంచాయతీలో ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొన్నారు. పుదిపట్ల అరుంధతివాడలో పర్యటించిన నాని మాట్లాడుతూ ఒకే ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చిన వైసిపి దురాగాతాలకు పాల్పడుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో దుర్భిక్షపాలన కొనసాగుతుందని, అన్యాయం, అరాచకరం ఎక్కువైనాయని ఆవేదన వ్యక్తం చేసారు. దొంగ ఓట్లకు కేరాఫ్ అడ్రస్‌గా ఎమ్మెల్యే కార్యాలయాన్ని వాడకున్న ఘనత చెవిరెడ్డికే దక్కుతుందన్నారు. తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు తాయిళాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో గత 9 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా, మఠం భూములు స్వాహాతో పాటు స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో ఇసుకను, స్థలాన్ని అమ్మిన ఘనత ఎమ్మెల్యే కుటుంబానికే చెందుతుందన్నారు. పంచ భూతాలను అమ్మేసిన ఘనత వైకాపా నాయకులకే చెందుతుందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపికి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

న్యాయానికి సంకేళ్ళు:

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ...ఆదివారం టిడిపి శ్రేణులు తిరుపతిరూరల్ కాలూరు క్రాస్ వద్ద నిరసన వ్యక్తం చేసారు. చంద్రబాబు ఆరోగ్యంపై వైకాపా సర్కార్ చిన్నచూపు చూస్తుందని, 14 సంవత్సరాలు పాటు సుభిక్ష పాలన అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని గుర్తు చేసారు.

